జిల్లా ప్రజలకు మంత్రి జగదీశ్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు

జిల్లా ప్రజలకు విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదనే స్ఫూర్తితో.. చెడు మీద మంచి సాధించిన విజయానికి సంకేతంగా విజయదశమి జరుపుకుంటామని ఆయన పేర్కొన్నారు. దసరా రోజున పాలపిట్టను దర్శించి, పవిత్రమైన జమ్మిచెట్టుకు పూజలు చేసే సంప్రదాయం గొప్పదని పేర్కొన్నారు. జమ్మి ఆకును బంగారంలా భావించి పంచుకొంటూ, పెద్దల ఆశీర్వాదాలను అందుకుంటూ, అలయ్ బలయ్ తీసుకొంటూ ప్రేమాభిమానాలను చాటుకోవడం దసరా పండుగ ప్రత్యేకత అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనతికాలంలోనే అభివృద్ధిని సాధించి రాష్ట్రాన్ని ముందంజలో నిలిపిన తెలంగాణ పాలన, దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. విజయానికి సంకేతమైన దసరా నాడు తలపెట్టిన కార్యాలన్నీ ఫలించాలని ఆకాంక్షించారు. విజయ దశమి స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు. ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో జీవించేలా ప్రజలను దీవించాలని కనక దుర్గమ్మను మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రార్థించారు.

మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే భాస్కర్‌రావు దసరా శుభాకాంక్షలు

మిర్యాలగూడ, అక్టోబర్ 22 : దసరా పండుగ మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరికీ సుఖ సంతోలను, ఆయురారోగ్యాలను తేవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆకాంక్షించారు. ఆదివారం నియోజకవర్గ ప్రజలకు ఆయన దసరా శుభాకాంక్షలు తెలిపారు. దుర్గాదేవి నవరాత్రులు రాక్షసులను వెంటాడి సంహరించిందని, పదవ రోజున రాక్షసులపై విజయం సాధించిందన్నారు. మనలోని దుర్గుణాలే రాక్షసులని, దైవాంశమే ఆ మహాశక్తి అని, ఆ శక్తిని గుర్తించి ఆరాధించి మనలోని దుర్గుణాలను తొలగించమని వేడుకోవడమే దుర్గా నవరాత్రుల పూజల్లోని అంతరార్థమని పేర్కొన్నారు. చెడుపై మంచి విజయం సాధించిన రోజున దసరాగా జరుపుకొంటామని, ప్రజలందరూ సంతోషంగా పండుగ జరుపుకోవాలని కోరారు.

ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన యోధుడు కొమురంభీమ్

- బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు దశరథనాయక్

కొమురం భీమ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మిర్యాలగూడ, అక్టోబర్ 22: ఆదివాసీల హక్కుల కోసం ఉద్యమించిన యోధుడు కొమురం భీమ్ అని బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోతు దశరథనాయక్ అన్నారు. కొమురం భీమ్ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద భీమ్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సామాజిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయరాజు, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, మాడ్గుల శ్రీనివాస్, బాబు రావు, బీసీ సంఘం నాయకులు తిందరాసు విష్ణు, అహ్మద్‌ఖాన్, రావిరాల అంజ య్య, సైదా నాయక్, కిషన్, భిక్షం పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

PLOT FOR SALE
★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777100 | తొలుపునూరి : 9182777638

దుర్గాదేవిగా అమ్మవారు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- చిట్యాలలో దుర్గాదేవి శోభాయాత్ర
- ప్రారంభించిన ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల : శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నిడమనూరు, అక్టోబర్ 22 : మండలంలోని బొక్కమంతల పహాడ్ గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం భక్తులకు మహాన్నదానం చేశారు. కార్యక్రమంలో అమిరెడ్డి వెంకట్‌రెడ్డి, వేణుధర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ అర్పెనబోయిన వెంకన్న, మాజీ ఎంపీటీసీ జిల్లేపల్లి బాలకోటి, చింతకుంట్ల మల్లారెడ్డి, శ్రీనివాస్, శంకర్, శివ, అనిల్ పాల్గొన్నారు.

శోభాయమానంగా శోభాయాత్ర

చిట్యాల : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిట్యాలలో అమ్మవారి శోభాయాత్రను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. అందంగా ముస్తాబు చేసిన రథంపై అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి పట్టణంలోని జాతీయ రహదారిపై శోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారిని భక్తులు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. సంతోష్‌నగర్‌లో నేతాజీ యువజనం సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల వద్ద గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి దంపతులు అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, శీలా సత్యనారాణ, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండె సైదులు, పొన్నం లక్ష్మయ్య, వనమా వెంకటేశ్వర్లు, గుండెబోయిన సైదులు, జిట్ట చంద్రకాంత్, దాసరి నర్సింహ, కోనేటి కృష్ణ, పందిరి గీత, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, చిత్రగంటి ప్రవీణ్ పాల్గొన్నారు.

దామరచర్లలో చండీహోమం

దామరచర్ల : దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా మండల కేంద్రంలోని కనకదుర్గ ఆలయంలో ఆదివారం చండీహోమం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అర్చనలు, శతనామ పూజలను అర్చకులు పవన్‌కుమారాచార్యులు, నిఖిలాచార్యుల ఆధ్వర్యంలో చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కందుల నాగిరెడ్డి, వెంకటరెడ్డి, పడిగెపాటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

చిట్యాలలో అన్నదానం చేస్తున్న గుత్తా అమిత్‌రెడ్డి

వివిధ రూపాల్లో దుర్గామాత

రామగిరి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు దుర్గామాతగా భక్తులకు దర్శనమిచ్చింది. తులసీనగర్ సరస్వతీ దేవి ఆలయంలో అమ్మవారిని మహాగౌరిగా, మహాలక్ష్మి ఆలయంలో ధనలక్ష్మి దేవీగా అలంకరించారు. రాక్‌హిల్స్‌కాలనీ రోడ్డు నంబర్5లో అమ్మవారిని మహిషాసుర మర్ధినిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వీటీకాలనీ శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

కట్టంగూర్‌లో నవకన్య పూజ

కట్టంగూర్ : మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ ఆలయ ఆవరణలో అమ్మవారి విగ్రహం వద్ద ఆదివారం నవకన్య పూజ నిర్వహించారు. పదేండ్లలోపు బాలికలను అమ్మవారిగా భావించి పూజలు చేశారు. కార్యక్రమంలో పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ, పంచాంగ కర్త రామడుగు అశ్విన్ కార్తీక్ శర్మ, రోహిత్ శర్మ, ఉత్సవ కమిటీ సభ్యులు జిలేంద్ర శర్మ, కోమటి భాస్కర్, చెరుకు వెంకన్న, మీలా వేణు, కాపుగంటి నరేశ్, వీరేశ్, కొల్లూరు శివ, చెరుకు రాము పాల్గొన్నారు.

నిడమనూరు : బొక్కమంతలపహాడ్‌లో కుంకుమార్చన పూజలు

దామరచర్లలో చండీహోమంలో పాల్గొన్న భక్తులు

కట్టంగూర్ : నవకన్య పూజలో పాల్గొన్న బాలికలు

కేతేపల్లి : దుర్గాదేవి పూజల్లో పాల్గొన్న భక్తులు

అభివృద్ధిని గడపగడపకూ వివరించాలి

నూతనకల్, అక్టోబర్ 22 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకూ వెళ్లి వివరించి బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎంపీపీ భూరెడ్డి కళావతీసంజీవరెడ్డి, జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని బిక్కుమళ్ల, మాచనపల్లి, లింగంపల్లి, అల్గునూరు, బిక్కుమళ్ల గ్రామాల్లో ఈ 29న తిరుమలగిరిలో నిర్వహించే సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, మున్న మల్లయ్య, బత్తులసాయిల్, గంగయ్య, సత్తయ్య, లింగయ్య, నాగేశ్, ఎర్రయ్య, కోటేశ్, జాన్, రవి, వెంకన్న పాల్గొన్నారు.